2024 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేపట్టాలి

వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభాకర్

మలక్‌పేట, డిసెంబర్ 3: మాదిగ ఉప కులాల వర్గీకరణ 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2024 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేపట్టాలని కోరుతూ తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్, సభ్యులు షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై న్యాయ విచారణ కమిషన్ చైర్మన్‌కు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేస్తే చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉందని, 2011 జనాభా లెక్కల ప్రకారం 32,33,642 జనాభాను కలిగి ఉందని, 2024 ప్రకారం ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని వారు వివరించారు. కమిషన్‌ను కలిసిన వారిలో తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొయ్యడ వెంకటస్వామి, శ్రీను మాదిగ ఉన్నారు.

ఆకట్టుకున్న చిత్రకళా ప్రదర్శన

రవీంద్రభారతి, డిసెంబర్ 3 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలోని ప్రాంగణంలో ఉమేశ్వరి దీప బహదూర్ మారిషస్ చిత్రకళ ప్రదర్శన ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ సాహితీ వేత్త బీఎస్ రాములు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వరిజిస్ట్రార్ గౌరీశంకర్, హైదరాబాద్ సొసైటీ ప్రెసిడెంట్, తెలంగాణ అమరజ్యోతి రూపకర్త రమణారెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేశ్ విచ్చేసి చిత్రకళను ప్రారంభించి తిలకించారు. ఈ కార్యక్రమంలో పికాసో ద స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ బైరు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును అమలు చేయాలి

రవీంద్రభారతి,డిసెంబర్ 3: ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని మాదిగ మేధావుల ఫోరం డిమాండ్ చేసింది. ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లు జనాభా దామషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందని అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ కాశీం, అధ్యక్షుడు డా.ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వీరాస్వామి, వశపాక నరసింహా, గుమ్మడి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 3: పేదలకు అత్యాధునిక వైద్యం అందించే విధంగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు. సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

చర్లపల్లి, డిసెంబర్ 3: ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారు పాదయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, మహేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, లక్ష్మణ్ గౌడ్, సురేందర్‌గౌడ్, ప్రభాకర్, సత్యనారాయణ, నాథం, వెంకులు, హరినాయక్, మోహన్‌రెడ్డి, మల్లేశ్, రాంబాబు, ఆనంద్ గౌడ్, చంద్రకళ, అప్పి, కృష్ణవేణి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి ఆత్మబలిదానాన్ని మరువలేం

శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు యాదవ్, సతీశ్‌రెడ్డి

మన్సూరాబాద్, డిసెంబర్ 3: మలిదశ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అరెస్ట్, ఉద్యమకారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న అమరుడు కాసోజు శ్రీకాంతాచారిని యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని మాజీ కార్పొరేషన్ చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు యాదవ్, వై. సతీశ్‌రెడ్డి అన్నారు. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కార్పొరేషన్ చైర్మన్లు హాజరై శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూగుంట్ల నరేశ్, అయోధ్య యాదవ్, షఫీ, సతీశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఎల్బీనగర్ చౌరస్తాలో కాసోజు శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చేసుకున్న సంఘటన తమను ఎంతో కలచివేసిందని మలిదశ ఉద్యమకారుడు గోర శ్యాంసుందర్‌గౌడ్, మారోజు రామాచారి తెలిపారు. ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారు హాజరై మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న గోర శ్యాంసుందర్‌గౌడ్, మారోజు రామాచారి

బైండ్ల కులానికి న్యాయం చేయాలి

ఏక సభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బైండ్ల కమిటీ సభ్యులు

ఆర్కేపురం, డిసెంబర్ 3 : సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌నను కలిసి బైండ్ల కులాన్ని సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని బైండ్ల రాష్ట్ర కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణనలోకి తీసుకొని సుమారు 6లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని తెలిపారు. బైండ్ల పూజారులు గ్రామతదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని చెప్పారు. అదే విధంగా ఏకసారుప్యత కలిగిన సమూహాలైన గ్రామదేవతల పూజారులు బైండ్ల, పంబాల, కొలువుల పద్యావతి, అసాదుల, పోతరాజులను ఎస్సీ-ఏ జాబితాలో చేర్చి 7శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల పూజారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి యాదగిరి, ఏర్పుల ఎల్లయ్య, చిన్నపాక శంకర్, ఏర్పుల భాస్కర్, చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ముప్పాళ్ల సుధాకర్ తదితరులు ఉన్నారు.

న్యాయ సేవల కోసం సంప్రదించండి

సెమినార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి శ్రీదేవి

ఆర్కేపురం, డిసెంబర్ 3 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు సుస్థిర భవిష్యత్తుపై భరోసా అనే అంశంపై మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థ, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల సంస్థ నిర్దేశాల మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయ స్థానం ప్రాంగణంలో ఉన్న జిల్లా న్యాయ సేవల సంస్థలో మానసిక రోగులకు, మానసిక దివ్యాంగుల సేవల కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పరుస్తున్నట్లు ప్రకటించారు. హక్కుల సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాల సౌలభ్యం అందకపోవటం, దివ్యాంగులుగా ఉన్న కారణంగా విద్యా సంస్థలలో ప్రవేశం లభించకపోవటం వంటి సమస్యలు ఉన్నవారు న్యాయ సేవల కోసం తమను సంప్రదించాలని కోరారు. నిజాయతీగా అమాయకత్వంతో ఉండే దివ్యాంగజనులకు అవసరమైన న్యాయ సేవలను అందించటంలో న్యాయ సేవల సంస్థకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. జిల్లా పిల్లల సంక్షేమ కమిటీ చైర్మన్ శ్యామలా దేవి మాట్లాడుతూ మానసిక దివ్యంగులకు వసతి సౌజన్యంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలు ఏర్పరచటం చాలా అవసరమని చెప్పారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్ ఉన్నారు.

ఆలయ అభ్యున్నతికి చేయూతనందిస్తాం

నగదును అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, డిసెంబర్ 3 : ఆలయాల అభివృద్ధికి చేయూతనందిస్తామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ చౌరస్తాలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయానికి విగ్రహాన్ని ఇప్పించడానికి చిలుకానగర్ కార్పొరేటర్ ముందుకువచ్చారు. ఈమేరకు ఆలయ కమిటీ ప్రతినిధులకు మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆలయ ప్రతినిధులు ఉన్నారు

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



గాంధీనగర్‌లో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, డిసెంబర్ 3 : ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని జయనగర్, ఆస్మాన్‌ఘడ్, గాంధీనగర్‌లలో జలమండలి, జీహెచ్ఎంసీ, శానిటేషన్, విద్యుత్ వీధి దీపాలు, ఎంటమాలజీ, విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి పర్యటించి తాగునీరు, డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్‌వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి లోప్రెషర్ సమస్యను సత్వరమే పరిష్కరించటానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా మురుగునీటి సమస్యలు తరుచూ వస్తున్నందున డ్రైనేజీ లీకేజీలను అరికట్టడానికి అవసరమైన మరమ్మతు పనులను చేపట్టాలని జలమండలి అధికారులను ఆదేశించారు. జయనగర్ కాలనీలో పుట్‌పాత్ నిర్మాణ పనులను, రోడ్ల ఆధునీకరణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటిని పరిష్కరించడానికి అధికారులు చొరవచూపాలన్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ సంక్షేమ ప్రతినిధులు ఎమ్మెల్యే బలాల దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గాంధీనగర్‌లో పర్యటించిన సందర్భంగా బస్తీవాసులు అనేక ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఆస్మాన్‌ఘడ్ డీజీఎం హస్మత్ అలీ, ఆస్మాన్‌ఘడ్ జలమండలి మేనేజర్ అల్తాప్, సైదాబాద్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, జయనగర్ కాలనీ, గాంధీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు.

రెండు కాలనీల మధ్య గొడవలు సరికాదు

వనస్థలిపురం, డిసెంబర్ 3 : తమ స్వార్థం కోసం కొంత మంది రెండు కాలనీల మధ్యన గొడవలు పెడుతున్నారని కాలనీల ప్రతినిధులు జక్కిడి సంజీవరెడ్డి, రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు కాలనీల మధ్య ఉన్న సరిహద్దును వివాదాస్పదం చేస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. నర్సింహ, కృష్ణ తమ స్వార్థం కోసం ప్లాట్లు కొన్న యజమానులు ఇండ్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారన్నారు. రెండు దశాబ్దాలుగా సరిహద్దు సమస్య లేదని, ఇటీవల వారు అడిగిన డబ్బులు ఇవ్వనందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై గతంలోనే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి, పట్టా భూమి పక్క పక్కనే ఉండటంతో పట్టాదారులు ప్లాట్లు చేసి అమ్మారని, ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమించుకున్నారన్నారు. ఆక్రమించుకున్న భూముల్లో చాలా మంది బినామీలుగా చేరి సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. వివాదాలు సృష్టిస్తున్న ఇరువురిపై ఫిర్యాదులు చేస్తామన్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికే దీనిపై స్పష్టతనిచ్చారని, త్వరలో డిజిటల్ సర్వే నిర్వహిస్తామన్నారు. ప్లాట్లు కొనుక్కున్న మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.

వెంకటేశ్వర కాలనీ, జక్కిడి రాంరెడ్డి కాలనీ సరిహద్దు వద్ద పరిశీలన చేస్తున్న అధికారులు

బడంగ్‌పేట కార్పొరేషన్‌లో నిధులు గోల్ మాల్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

బడంగ్‌పేట, డిసెంబర్3: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న నిధుల గోల్ మాల్ వ్యవహారంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, నాయకులు గౌర శ్రీనివాస్, నిమ్మల శ్రీకాంత్, వీరకర్ణ రెడ్డి, చెర్కుపల్లి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నాదర్‌గుల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలాపూర్ శివాజీ చౌక్ నుంచి గణేశ్ చౌక్ వరకు రోడ్డు కోసం ఎన్ని సార్లు తీర్మానాలు చేస్తారు, ఎన్ని సార్లు ఎజెండాలో చేర్చుతారో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ సరస్వతి, డీఈ జ్యోతి సమాధానం చెప్పాలన్నారు. ఒక్క రోడ్డుకు మూడు సార్లు బిల్లులు ఎలా పెడుతారో అర్థం కావడం లేదన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలపై చర్చిస్తే మేయర్, కమిషనర్ దాట వేత ధోరణి అవలంభించారని వారు ధ్వజమెత్తారు. ఒకే రోడ్డు కోసం 2023 ఎజెండాలో, 2024లో, మూడో సారి హెచ్ఎండీఎ కమిషనర్ నిధులతో పెట్టినట్లు చేర్చడం పై అనుమానాలు ఉన్నాయన్నారు. అదే రోడ్డుకు మూడో సారి రూ 1.25కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఒక్క రోడ్డుకు పదే పదే నిధులు కేటాయించడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ లో వార్షిక బడ్జెట్ రూ.82 కోట్లు ఉన్నట్లు అధికారులు చెప్పడం జరిగిందన్నారు. అయితే ఇప్పటికే రూ.160 కోట్ల పనులకు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. కౌన్సిల్‌కు విరుద్ధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. బడ్జెట్ లేకుండా కౌన్సిల్ సమావేశాలు పెడుతున్నారని వారు మండి పడ్డారు. గతంలో తీర్మానాలు చేసిన పనులు ఎన్ని పూర్తి చేయించారో చెప్పాలని కమిషనర్, మేయర్‌ను వివరణ అడుగగా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్ని పనులకు బిల్లులు ఇచ్చారో లెక్కలు చెప్పడం లేదన్నారు. టెండర్ లేకుండా అడ్డగోలుగా పనులు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తే బిల్లులు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. నిధులు లేకుండానే రూ.52 కోట్లకు ఎలా తీర్మానాలు చేస్తారని అన్నారు. చేసిన పనులకు ఆమోదం లేదన్నారు. ఈ విషయాలపై పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు హెచ్చరించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా మేయర్, కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు నోరు మొదపడం లేదని వారు ఆరోపించారు. మేయర్ ప్రమేయం లేకుండానే పార్కులు కబ్జా అవుతునాయా? అంటు వారు ప్రశ్నించారు. పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై చార్జిషీట్ విడుదల చేస్తున్న యాకుత్‌పురా బీజేపీ నాయకులు

సైదాబాద్, డిసెంబర్ 3 : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే గద్దెదిగిపోవాలని బీజేపీ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి వీరేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం బీజేపీ యాకుత్‌పురా నియోజవర్గం కన్వీనర్ బండా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై, కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ, ఆరు అబద్ధాలు ఆరు మోసాలపై యాకుత్‌పురా నియోజకవర్గం బీజేపీ నాయకులు చార్జిషీట్ వేశామన్నారు. అదే విధంగా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలపై, ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు నెరవేరని వాగ్దానాలపై చార్జిషీట్ వేయటం జరిగిందని, దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మగూడ మాజీ డివిజన్ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్, బీజేపీ నాయకులు చంద్రశేఖర్, వెంకటేశ్, మహేశ్, నిరంజన్, మోహన్ కృష్ణ, రఘుకాంత్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ దవాఖాన వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

కందుకూరు, డిసెంబర్ 3 : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మండల సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. ఆశవర్కర్లతో కలిసి మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించి డాక్టర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 నెలలు అవుతున్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిండంలో విఫలమైనట్లు తెలిపారు. నెలకు రూ. 18 వేల వేతనం చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి మాట మార్చినట్లు తెలిపారు. ఆశవర్కర్ల సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆశవర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని తెలిపారు. కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించారని పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. ఆశ వర్కర్లు రెక్కాడితే డొక్కాడని నిరు పేదలుగా ఉన్నారని వివరించారు. ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం మండల అధ్యక్షులు సరస్వతి, సంఘం నాయకులు సుశీల, సంధ్య,బాగ్య, జయసుధ, శ్రీలత, ముంతాజ్ బేగం, అప్రోచ్, శ్రావణి పాల్గొన్నారు.

రోడ్డుపై నీటి గుంతతో ఇక్కట్లు

మోహన్‌నగర్ కమర్షియల్ ట్యాక్స్ కాలనీ దేవాలయం పక్క వీధి ఆరంభంలో నిలిచిన వర్షపు నీరు

ఎల్బీనగర్, డిసెంబర్ 2: వర్షం నీరైనా, మురుగునీరైనా అక్కడ తిష్ట వేసిందంటే ఈ దారిలో వెళ్లే వారికి కష్టాలే.. ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లేందుకు ఉన్న దారి అంతా నీటి గుంటగా మారడంతో ఈ దారిలో ప్రయాణించే వాహనాలకు రోడ్డు కన్పించడం లేదు. ఇక నడిచేవారికి అసలు దారే లేకుండా పోతుంది. ఈ దుస్థితి కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ కమర్షియల్ ట్యాక్స్ కాలనీలో చోటు చేసుకుంది. అధికారులకు చెబితే కొత్త రోడ్డు వేయాలంటారు... ఎస్టిమేషన్ చేయాలంటారు... అప్పటివరకు మేం నడిచేదెలా అంటూ కాలనీవాసులు వాపోతున్నారు. స్థానిక కార్పొరేటర్ పవన్‌కుమార్ నివాసానికి సమీపంలోనే ఉన్న ఈ దారిలో కనీసం రోడ్డుపై నుంచి వర్షం నీటిని తొలగించే వారే కరువయ్యారు. వర్షాకాలంలో పనిచేసే ఎమర్జెన్సీ టీంల కాలం ముగియడంతో వారు అందుబాటులో లేరని, తాజాగా తమ వద్ద పనిచేసే సిబ్బంది లేకపోవడంతో ఏమీ చేయలేకపోతున్నామని సంబంధిత అధికారులే మిన్నకుండిపోతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తే నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి మంజూరు చేసి రోడ్డు వేస్తామంటున్నారు. ఇక అప్పటివరకు తమ పరిస్థితి ఏమిటని కాలనీవాసులు వాపోతున్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న న్యాయవాద జేఏసీ నేతలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు,డిసెంబర్3: తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం అమరుడైన శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాద జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడం కోసం అసువులు బాసిన శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంతో జేఏసీ నేతలు కొంతం గోవర్ధన్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర, తెలంగాణ న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పీతం ప్రదీప్‌కుమార్,నర్సింగోజ్ నరేశ్‌కుమార్,మంత్రిరవీందర్‌రావు,అరుణ్‌కుమార్,మాధవి ,లక్ష్మీదేవి,గురువయ్యగౌడ్,సదానందం,బాల్‌రెడ్డి,తూడి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్: విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రామంతాపూర్ గోకుల్‌నగర్‌లో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాళ్లబండి కుమారస్వామి, భీష్మాచారి, కేఎన్‌చారి. రవీందర్‌చారి, అశోక్